తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 30-04-2025 పేజీ :-20

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పై కొనసాగుతున్న పరిశీలన

**కల్వకుర్తి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి ప్రజలు దరఖాస్తులు చేసుకోగా అర్హులైన లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి నిజ నిజాలను పరిశీలించిన అధికారులు ఎంపీడీవో వెంకట్ రాములు కల్వకుర్తి మండల పరిధిలోని గుండూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి పరిశీలన చేశారు. ఆ ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న 40 ఇళ్ళను అర్హుల జాబితా ప్రకారం అరులైన వారి పరిశీలించారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల పర్యవేక్షకులు విజయభాస్కర్, సీనియర్ నాయకులు ఫిరోజ్ ఖాన్, అధికారులు రాఘవేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి వీరస్వామి, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన వైష్ణవి ని సన్మానించిన మంత్రి పొన్నం





**హుస్నాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ ఎన్సాన్ పల్లి లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీఎస్ గ్రూప్ లో 468/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన హుస్నాబాద్ విద్యార్థిని రాధారపు వైష్ణవి, వారి తల్లిదండ్రులను వారి నివాసానికి వెళ్లి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి ఘనంగా సన్మానించారు. హుస్నాబాద్ బిడ్డ వైష్ణవి 468 మార్కులు సాధించి ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఈ పోటీ ప్రపంచంలో కష్టపడి చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. వైష్ణవి కి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. వైష్ణవికి ఏ అవసరం ఉన్న ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్న అన్నారు. గురుకులాల్లో చదువుకున్న దాదాపు 150 మంది ప్రతిభ కనబరిచిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు సన్మానం చేశాం అన్నారు. ఇలా చేస్తే ఇతర విద్యార్థులకు ఆదర్శంగా తీసుకొని వారు కూడా చదువుల్లో రాణిస్తారన్నారు.

# తీగలపల్లి భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందేనా ?

## -నష్టపారహారం అందలేదని భూ నిర్వాసితుల ఆవేదన



2లో

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :** ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన తీగలపల్లి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు, రైతులు కొంతమంది ఇప్పటికి నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులలో భాగంగా ఏదుల రిజర్వాయర్లో నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని తీగలపల్లి గ్రామ భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందని ద్రాక్షగా మిగిలిపోయింది. భూ నిర్వాసితులకు పరిహారం అందక ఏళ్లతరబడి ఎదురుచూస్తూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల అప్పుడు మాయమాటలు చెబుతూ వచ్చారే తప్ప వారికి ఇప్పటివరకు న్యాయం జరగలేదు. కొల్లాపూర్ నియోజక వర్గం లోని పలు గ్రామాల ప్రజలు పాలమూరు-రంగారెడ్డి రిజర్వాయర్ లో తమ విలువైన భూములను నష్టపోయారు.

# పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మోమిన్ పేట్ ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి :** మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో భాగంగా 44.30 కోట్ల వ్యయంతో చేపట్టే వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు.

7లో




# నూతన మోటర్ బిగించి నీటి సమస్య తీర్చినందుకు

**ఎమ్మెల్యే కి వెంకటేష్ మహరాజ్ రోహిత్ మహరాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన టకి తండా వాసులు.**

**బషీరాబాద్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రములోని 2వ 3వ వార్డులలో గత కొంతకాలంగా తీవ్ర నీటి సమస్య తలెత్తడంతో మాజీ ఎంపీటీసీ నరేష్ చవాన్, కాలనీవాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెస్ వెంకటేష్ మహరాజ్, రోహిత్ మహరాజ్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంకటేష్ మహరాజ్ వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించడంతో ఇవాళ కొత్త మోటర్ ను బిగించాడు నీటి సమస్య తీర్చినందుకు, దానికి కాలనీవాసులు తాండూర్ ఎమ్మెల్యే కి వెంకటేష్ మహరాజ్ కి రోహిత్ మహరాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మునీర్, మాజీ ఎంపీటీసీ నరేష్, సీనియర్ నాయకులు, పవన్ ఠాకూర్, సాయిలు గౌడ్, మనిక్ రావు శ్రీహరి, విషు , సిద్దార్థ, హన్మంతు, సునీల్, సబయ్య, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# తీగలపల్లి భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందేనా ?

**(మొదటి పేజీ తరువాయి)**

అప్పట్లో మీకు న్యాయం చేస్తామని ఆనాడు ఎక్సైజ్ శాఖ మంత్రి మంత్రిగా ఉన్న ఈనాటి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీలకే పరిమితమయ్యారని,ఇప్పటివరకు భూ నిర్వాసికులకు పరిహారంతో పాటు పునరావసం కల్పించలేదని ఆయా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు భూ నిర్వాసితులను న్యాయం చేసి పరిహారం అందించి ఆదుకోవాలని పాలమూరు-రంగారెడ్డి/ఏదుల ప్రాజెక్టులలో భూములను కోల్పోయిన రైతులు ప్రభుత్వాన్నీ,అధికారులను వేడుకుంటున్నారు.ఈ రెండు రిజర్వాయర్లు నాగర్ కర్నూల్,వనపర్తి జిల్లాల మధ్య ఉండడంతో ఒక జిల్లాకు ఒక న్యాయం ఇంకో జిల్లాకు ఇంకొక న్యాయమా అంటూ తీగలపల్లి భూ నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అదేవిదంగా ఏదుల, పాలమూరు,రిజర్వాయర్లు రెండు జిల్లాల మధ్యలో ఉండడంతో వనపర్తి జిల్లాలోని రాయపాకుల,కొంకలపల్లి,ఏదులలో గ్రామాలలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం, పునరావాసంతోపాటు రిజర్వాయర్లో చేపలు పట్టే విధంగా జీవనోపాధి కల్పించాలని కోరుతున్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు భూములు కోల్పోయిన తీగలపల్లి గ్రామ ప్రజలకు మంత్రి జూపల్లి కృష్ణారావ్ ఉన్నా ఎలాంటి భరోసా ఇవ్వడం లేదని,ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు తీగలపల్లి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని భూములు కోల్పోయిన రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నీట్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లాలో నీట్ ప్రవేశ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు నీట్ యూజీ -2025 పరీక్ష నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మే 4వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించే నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.గత ఏడాది ఈ పరీక్ష నిర్వహణపై పలు ఆరోపణలు వచ్చిన దృష్ట్యా ఈసారి ఎటువంటి లోపాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో మూడు ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ప్రభుత్వ బాలుర పాఠశాల,ప్రభుత్వ బాలికల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పరీక్షలకు మొత్తం 1029 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు.ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద జామర్లను ఏర్పాటు చేయడంతో పాటు,పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల బయోమెట్రిక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు తో పాటు ఏదైన ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు.పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్లు,పర్సులు,బంగారు ఆభరణాలు తదితర ఎలాంటి వస్తువులు అనుమతించరాదని సూచించారు.ఆయా కేంద్రాల్లో కంట్రోల్ రూం,సీపీ కెమెరాలు, అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలను పక్కనుందిగా నిర్వహించాలన్నారు. బ్యాంకుల నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా,పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్‌ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లు ఏర్పాటు చేసి అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద నిరంతరంగా విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదర్శించారు.పరీక్షా కేంద్రాల్లో త్రాగు నీరు,మరుగుదొడ్లతో పాటు పరిశుద్య పనులను చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ కు సూచించారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9100901606 ను సంప్రదించాలని సూచించారు.పరీక్ష చాలా కీలకమైనందని,తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ఒక్క సెంటర్ లో చిన్న పొరపాటు జరిగితే దేశం మొత్తం విద్యార్థులకు ఇబ్బంది ఏర్పడుతుందన్నారు.ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా పరీక్ష విజయవంతంగా జరిగేలా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్పీ శ్రీనివాస రావు,డిఎస్పీ మొగలయ్య,డి.ఈ.ఓ అబ్దుల్ గని,చీఫ్ సూపరిండెంట్ దేవేందర్ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారి ఈ.ఈ రమేష్ బాబు,మున్సిపల్ కమిషనర్ దశరథ్,ప్రిన్సిపల్స్,బ్యాంక్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూములను కాపాడండి

**బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కమిషనర్ కృష్ణవేణికి వినతి పత్రం అందజేత**

**కల్వకుర్తి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట రామగిరి దేవాలయ భూములను కాపాడాలని హైదరాబాదులోని రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యాలయంలో రాష్ట్ర దేవాదయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి కి గ్రామస్తులు, బిజెపి నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఆలయానికి చెందిన 540 ఎకరాలు భూములలోని 100 ఎకరాలకు పైగా ఉన్నగుట్టను కొంతమంది కాంట్రాక్టర్ ఇష్ట రీతిన మట్టిని అక్రమంగా తరలించడం జరుగుతుందని, దేవాలయ భూములను కాపాడవలసిన అవసరం ఉందని అన్నారు. మట్టిని అక్రమంగా తవ్విన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ బోడ నరసింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్, రఘుపతి పేట గ్రామస్తులు మల్లికార్జున్ రెడ్డి, వినయ రెడ్డి, రమేష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు నర్సింగ్ కాలేజ్ విద్యార్థుల దుర్మరణం

**గద్వాల ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బిఎస్సి నర్సింగ్ కాలేజీ చేస్తున్న విద్యార్థుల పైకి ఓ బొలెరో వాహనం దూసుకెళ్లడం తో ఇద్దరు విద్యార్థులు మక్తల్ చెందిన మహేశ్వరి (20) వనపర్తికి చెందిన మనిషా శ్రీ (21)ప్రమాద స్థలంలోనే దుర్మరణం చెందగా, మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి.కాలేజీ ముగించుకొని గద్వాల ఎర్రవల్లి రహదారిపై జిల్లా కేంద్రంలోని మహేంద్ర షోరూం ఎదుట నిల్చున్న విద్యార్థులపై ఎర్రవల్లి నుండి వస్తున్న బొలెరో వాహనం నిర్లక్ష్యంగా అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో మృతి చెందారు.అక్కడే పానిపూరి బండిని ఢీకొట్టడంతో అక్కడ నిలుచున్న ఓ బాలుడు పై గ్యాస్ సిలిండర్ ఆయిల్ పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్,స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎస్పీ టి.శ్రీనివాసరావు పరామర్శించి జరిగిన ప్రమాదం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.





## జొన్నలు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు

**కల్హేర్. 29.ఏప్రిల్. టప్రజాజ్యోతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని ర్యాకల్ గ్రామంలో మంగళవారం జొన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతులు పండించిన పంటను మద్దతు ధరను ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణీ పోర్టల్ వలన రైతులు మరియు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ధరణి పోర్టల్ మొత్తం తప్పుడు తడకలు ఉన్నాయని దాన్ని సరిచేయడనీకే కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి. భూ భారతి ని తీసుకొనివచ్చామని భూ భారతి ద్వారా కొన్ని ఏళ్ల భూమి సమస్యలను కూడా పరిష్కారం అయ్యేందుకు సులువుగా ఉంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు వ్యవసాయ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, తదితర గ్రామల నాయకులు రమేష్ చౌహన్. పండరి రెడ్డి. వినోద్ పటేల్.రాంరెడ్డి. వెంకట్ రెడ్డి. జైపాల్ యాదవ్.చంద్ర రెడ్డి. సంగారెడ్డి మరియు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహణ

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో జిల్లా కో ఆర్డినేటర్లు పారిజాత నరసింహ రెడ్డి ,దుర్గం భాస్కర్ ,జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న లిటీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన ఆత్మకు శాంతి చేకూరాలి: వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదంపై అందరం కలిసి పోరాడుదాం,పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన పహల్గం ఉగ్రవాదుల దాడిపై నిరసన,మరణించిన వారికి సంతాప కార్యక్రమంలో నగర మేయర్,డిప్యూటీ మేయర్,అల్ పార్టీ కార్పొరేటర్లు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,దొడ్ల



వెంకటేష్ గౌడ్,అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొని ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించరు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా మేయర్ కార్పొరేటర్లు మాట్లాడుతూ...కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని అన్నారు.ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్న భారత్ దేశం మొత్తం ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్నికి సహకరిస్తున్న పాకిస్థాన్ దేశానికి తగిన గుణపాఠం చెప్పాలని,ఉగ్రవాదుల చర్యను ఖండించారు.

## ఇరుమతాల మధ్య సామరస్యానికి పీస్‌మీటింగ్

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (ఏప్రిల్ 29):** ఇరుమతాల మధ్య సామరస్యాన్ని మరింత బలపరిచేందుకు, ప్రజా శాంతిని నిలుపుకోవడానికి జిల్లా పోలీసు శాఖ కీలక ముందడుగు వేసింది. ఇటీవల జిన్నారం మండల పరిధిలోని శివాలయం వద్ద శివుని విగ్రహ ధ్వంసం సంఘటన నేపథ్యంలో చోటు చేసుకున్న ప్రతికూల పరిస్థితుల నిమిత్తం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మంగళవారం నాడు జిన్నారం మండలం ఊట్ల గ్రామ శివారు లో ని యన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ అధ్యక్షతన పీస్‌మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్ చెరు సబ్ డివిజన్ పరిధిలోని వివిధ కుల, మతాల పెద్దలు, కుల సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు కలిపి సుమారు 500 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించాలి. జిల్లా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలి. ప్రజా శాంతికి భంగం కలిగే ఎలాంటి సంఘటనలెదురైన వెంటనే పోలిస్ లా దృష్టికి తీసుకురావాలని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు,"



అని హితవు పలికారు. వాస్తవాలను తెలియకుండానే సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం, రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు, పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. "ఫార్వర్డ్ మెసేజ్‌లు పంపే ముందు ఆలోచించండి. అవి చట్ట విరుద్ధమయ్యే అవకాశం ఉంటే జాగ్రత్తగా ఉండాలి. సోషల్ మీడియా పర్యవేక్షణపై ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటైంది," అని తెలిపారు.

## కాశీ మోని శ్యామ్ రావు ముదిరాజ్ కు ఉగాది శ్రమశక్తి అవార్డు-2025 ప్రధానం

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** గత 25 ఏళ్లుగా పాతబస్తీ సంక్షేమ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న ఛత్రినాక ఉప్పుగూడ నివాసి, ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు కాశమొని శ్యామ్ రావు ముదిరాజ్ కు ఉగాది శ్రమశక్తి అవార్డు-25 కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ మాజీ అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం రవీంద్రభారతిలో తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాలుగో వార్షికోత్సవ ఉత్సవాలు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేశారు. రాష్ట్రం నుంచి వివిధ జిల్లాలలో ప్రజా సంక్షేమం, వివిధ రంగాలలో కృషి చేసిన వారికి అవార్డులు ప్రధానం చేశారు. గత 25 ఏళ్లుగా డ్రైనేజీ పైపులు వేయించడం, వీధి దీపాలు రోడ్లను, నల్ల కనెక్షన్లను, స్మశాన వాటికల్లో హెడ్ లైట్స్, నల్ల తదితర రోడ్డు పనులను జిహెచ్ఎంసి



నిధుల ద్వారా పాతబస్తీ అభివృద్ధిలో వివిధ ప్రాంతాలలో మంజూరు చేయించి అందరి మన్నలను పొందారు. గతంలో మదర్ థెరిసా స్మారక అవార్డు, మహాత్మాగాంధీ సేవ రత్న పురస్కార్ తో పాటు ఎన్నో అవార్డులను వివిధ సంస్థల ద్వారా అందుకున్నారు. సంస్థ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆరే కటిక కార్వాన్ డివిజన్ నాయకులు బి.సూర్య, సంఘ సేవకులు జి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఆర్ ఐ, డిప్యూటీ తహసిల్దార్ ల సస్పెన్షన్

**సంగారెడ్డి , ఏప్రిల్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** తప్పుడు వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు చేసిన అధికారులు. బాధితుడు బతికుండగానే చనిపోయినట్లు నివేదిక సమర్పణ. బాధితుని ఫిర్యాదుతో సస్పెండ్ చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు. వాస్తవికతకు విరుద్ధం గా తప్పుడు వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు చేసినందుకు గాను గతంలో జహీరాబాద్ డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసి ప్రస్తుతం కల్హేర్ డిప్యూటీ తహసిల్దార్ గా చేస్తున్న బీటీ పవన్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాది లాల్ లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. జహీరాబాద్ మండలానికి చెందిన షేక్ అహ్మద్ తండ్రి బాసిత్ అహ్మద్ బతికే ఉన్నప్పటికీ అతను చనిపోయినట్లు అతని కోడలు బిపాషాకు వారసత్వ ధ్రువీకరణ పత్రం ఆర్ ఐ యాది లాల్ ఇచ్చిన పంచనామా నివేదిక మేరకు డిప్యూటీ తహసిల్దార్ వారసత్వ ధ్రువీకరణ పత్రంమంజూరు చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరుపకుండానే బతికి ఉన్న వ్యక్తి చనిపోయినట్లు పంచనామా నివేదిక సమర్పించారు. వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు చేసిన డిప్యూటీ తాసిల్దార్ బి.టీ. పవన్ కుమార్ , తప్పుడు నివేదిక సమర్పించిన ఆర్ ఐ యాదిలాల్ లను తెలంగాణ సివిల్ సర్వీసెస్ ప్రకారం విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకుగాను డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐలను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు.




## ఉగ్రదాడికి నిరసనగా కన్నీటి నివాళులర్పించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** జమ్ముకాశ్మీర్ లోని పహాల్గామ్ లో ఇటీవలే జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన లిబర్టీ లోని జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో కన్నీటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహారించాలని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసీ కమీషనర్లు, తదితర డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద ప్రజల మోటార్లను జప్తు చేయవద్దు

**వాటర్ వర్క్ మేనేజర్ కు వినతి పత్రం అందించిన తూము శ్రావణ్ కుమార్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ బస్తీలలో పేద ప్రజల ఇళ్ళలో వాటర్ మోటార్ల జప్తును నిలిపివేయాలని మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ ప్రభాకర్ రావు కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసాపేట్ డివిజన్ పరిధిలోని జనతా నగర్, వడ్డెర బస్తీ, భరత్ నగర్ ఈ డబుల్ ఎస్, చైతన్య బస్తీ, మూసాపేట్ ఓల్డ్ విలేజ్ లో ప్రజలు కేవలం హెచ్ఎమ్డబ్ల్యూఎస్ %డ% ఎస్ బి ద్వారా సరఫరా అయ్యే నీటి మీదనే ఆధారపడి ఉంటారని, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ %డ% ఎస్ బి సరఫరా చేసే నీరు ప్రెషర్ లేని కారణం చేత ప్రజలు మోటార్లు బిగించాల్సిన పరిస్థితి నెలకొన్నదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు సజావుగా నీటి లభ్యత పొందారని, ఏనాడూ ఈ సమస్య రాలేదని, మోటార్లు జప్తు చేయాల్సిన అవసరం రాలేదని అన్నారు. కేవలం ఇప్పుడే ఎందుకు ఈ సమస్య వచ్చిందో తెలుసుకొని ప్రెషర్ పెంచే విషయం ఆలోచించి ప్రెషర్ పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాని పేద ప్రజల మోటార్లు జప్తు చేయవద్దని పేద ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిగె తుకారాం, నరేష్, అక్బర్ పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం రైతుల పాలిట భూ సమస్యలు తీర్చే ఆయుధం లాంటిది

**అధికారాల వికేంద్రీకరణ**

**పౌతి కోసం నోటీస్ విధానం సత్వర న్యాయ సేవలు**

**భూ భారతి తో భూ సరిహద్దుల మధ్య గొడవలు ఉండవు**

**రైతులకు అండగా.. భూ భారతి చట్టం**

**అక్షాంశాలు, రేఖాంశాలతో పక్కాగా హద్దులు ,భూ పటం.**



**సంగారెడ్డి , ఏప్రిల్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మంగళవారం వట్ పల్లి, అందోల్ మండల కేంద్రాల్లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, "భూ భారతి చట్టం రైతుల పాలిట భూమి సమస్యలు తీర్చే శక్తివంతమైన ఆయుధంలా పనిచేస్తుంది" అని పేర్కొన్నారు. ఈఈ చట్టం లో అధికారాల వికేంద్రీకరణ, పౌతి కోసం నోటీస్ విధానం, సత్వర న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ చట్టం తో భూ సరిహద్దుల మధ్య గొడవలు ఉండవు అని ,భూమికి భూదార్, అక్షాంశాలు రేఖాంశాల తో పక్కగా హద్దులు , భూ పటం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రైతులు భూ మాతను నమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు. అలాంటి భూములకు హక్కులు లేక గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. దరణిలో జరిగిన పొరపాట్లను పరిష్కరించే అధికారం అధికారులకు లేకపోవడం వల్ల సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, అందువల్ల రైతులు కోర్టుల చుట్టూ తిరిగి తిరిగి నానా అవస్థలు పడ్డారని తెలిపారు. ధరణి స్థానంలో నూతన చట్టాన్ని తేవడానికి ప్రభుత్వం నిపుణులతో కమిటీని వేసి అన్ని రాష్ట్రాల్లో పరిశీలించి రైతులకు సులువైన చట్టాన్ని అందుబాటులో తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రైతు సదస్సులు నిర్వహిస్తూ రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు నుండి వచ్చిన సలహాలు, సూచనలు భూ భారతి చట్టంలో పొందుపరచడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భూముల హక్కులు సులువుగా రైతుకు తీసుకోవడానికి వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. భూ భారతితో రైతుల భూములకు పటిష్ట రక్షణ కలుగుతుందనిపట్టాలు రావడం వల్ల రైతు భరోసా, రైతు బీమా బ్యాంకు రుణాలు వస్తాయని తెలిపారు. రైతులు గ్రామాలలో భూ భారతి చట్టంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సమావేశంలో రెవిన్యూ, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు లు, రైతుసంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజం లో అన్ని విషయాల మీద స్పందించడం లో రాందేవ్రావు ఆసుపత్రి ముందంజ లో ఉంటుంది




**ఉగ్రవాదాన్ని కూకటివెళ్లతో కదిలించాలని ఆసుపత్రి ఎండీ కల్నల్ కమలాకర్ పిలుపు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** ఉగ్రవాదాన్ని దేశం నుండి పాలద్రోలాలని, మానవత్వాన్ని పెంపొందించాలని ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం లో జరిగిన మరణకాండకు నిరసనగా ఆ దమానకాండ లో మరణించిన వారి కుటుంబాలకు సంఘీభావం గా రాందేవ్రావు ఆసుపత్రి, కుముదిని దేవి కాలేజ్ అండ్ స్కూల్ అఫ్ నర్సింగ్ సిబ్బంది తమ నిరసన ను శాంతి ర్యాలీ ద్వారా తెలియజేసారు. లక్ష్మి కమలాకర్ జాతీయ జండా ను ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి కమలాకర్ మాట్లాడుతూ మానవత్వ విలువలను, దేశ భక్తి ని అందరు పెంపొందించుకోవాలని అన్నారు. ఇలాంటి సంఘటనలను ఎవ్వరు పాల్పడకూడదని ఉగ్రవాదులకు చేతులెత్తి వేడుకుంటున్నాని అన్నారు. ఆసుపత్రి ఎండీ కల్నల్ డా. కామలాకర్ మాట్లాడుతూ దేశ సైనికులకు, దాని రక్షణ వ్యవస్థకు మరిన్ని విశేష అధికారాలు ఇవ్వాలని అన్నారు. ఉగ్రవాదం అనేది దేశానికీ హాని చేస్తుందని, శాంతి భద్రతలను భంగం కలిగిస్తుందని డా. ఛాయా దేవి అన్నారు. దేశంలో భారతీయులందరు ఒకటే అని, మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అని శిరీష అంబల్ల అన్నారు. ఏ మతం ఐనా హింసను ప్రోత్సాహించారుదని సీఈఓ డా. యోబు అన్నారు. 75 అడుగుల జాతీయ జండాను రాందేవ్రావ్ ఆసుపత్రి సిబ్బంది, కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది కలిసి శాంతి ర్యాలీ ని నిర్వహించారు. ఈ ర్యాలీ లో ఉగ్రవాదుల దాడి కి మృతి చెందిన వారి ఫోటో ల ముందు కాండిల్స్ వెలిగించి మౌనం పాటించారు. ఈ ర్యాలీ లో డాక్టర్లు, అడ్మిన్ స్టాఫ్, నర్సులు, హాస్పిటల్ సిబ్బంది, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.




## దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థంగా ఉచిత మజ్జిగ పంపిణీ

**వేసవిలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** వేసవికాలంలో బాటసారులకు మజ్జిగను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని కొండా విజయ్ అన్నారు. దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థంగా కెపిహెచ్బి లోని భాగ్యనగర్ కాలనీలో మంగళవారం రాహుల్ దాసరి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోల్డ్ మాన్‌గా కొండా విజయ్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ మాట్లాడుతూ, వేసవి తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా మజ్జిగ పంపిణీ చేయడం అనేది అభినందనీయమని, రాహుల్ దాసరి టీంకు తెలిపారు. మరెన్నో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని వారిని ప్రోత్సహించారు. ఈ వేసవి కాలం మొత్తం పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాసాగర్, శ్రీనివాస్ యాదవ్, హరికుమార్, హరికృష్ణ, సతీష్ నాయుడు, బుల్లెట్ రవి, రవీందర్, రాకేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఇన్నోవేషన్ విజేతలను ప్రకటించిన బోయింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** యూనివర్సిటీ విద్యార్థులు ప్రాథమిక దశలో ఉన్న స్టార్టప్ వాణిజ్యవేత్తలతో కూడిన ఏడు బృందాలు బోయింగ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్(బిల్డ్) పోటీ నాలుగో ఎడిషన్ 2024-25లో విజేతలుగా నిలిచినట్లు బోయింగ్ ఇండియా అండ్ సౌత్ ఏషియా ప్రెసిడెంట్ సలీల్ గుప్తే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ థ్రస్ట్ వర్క్స్ డైనెటిక్స్, నెక్సస్ పవర్, ఎక్స్ ట్రీవ్ ఇన్నోవేషన్స్, క్వాలివన్ టెక్నాలజీస్, రాఫా బయోనిక్స్, హైప్రిక్స్ ఏవియేషన్, త్రిశూల్ స్పేస్ జట్లు విజేతలుగా నిలిచాయని తెలిపారు. ఏరోస్పేస్, డిఫెన్స్, టెక్నాలజీ, సోషల్ ఇంపాక్ట్, సస్టెయినబిలిటీ రంగాల్లో తమ ఆలోచనలను స్పాన్సర్ చేసే ఈ విజేత జట్లకు రూ.10 లక్షల ఆర్థిక గ్రాంట్ లభిస్తుందన్నారు.




# భూభారతి చట్టంతో పారదర్శకత, జవాబుదారితనం

- రైతుల ఇబ్బందులను దూరం చేయడమే భూ భారతి చట్టం లక్ష్యం
- భూ సమస్యల పరిష్కార మార్గాలు సులభం
- భూ సమస్యలు మండల స్థాయి కార్యాలయంలోనే పరిష్కారం
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- పేద ప్రజల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం
- నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా
- రైతుల బంధువు... భూ భారతి చట్టం
- రుణమాఫీ, ఉచిత విద్యుత్,జీరో విద్యుత్ బిల్లు,సన్నలకి బోనస్,సన్న బియ్యం పంపిణీ లాంటి ఎన్నో పథకాలు అమలు చేశాం
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**సంగారెడ్డి , ఏప్రిల్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,అదనపు కలెక్టర్ మాధురి తో పాల్గొన్నారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణఖేడ్ పట్టణం లో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో స్థానిక శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి, అదనపు కలెక్టర్ మాధురి లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న అంబేద్కర్ జన్మదిన సందర్భంగా చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధాబైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు.

# మల్కాపూర్ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చేవెళ్ల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ వార్డులో ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ ఇతర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ బక్కారెడ్డి యాదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, కేరెల్లి కరుణాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బక్కారెడ్డి యాదిరెడ్డి, మల్గాని నరేందర్ గౌడ్, గండు రవీందర్ రెడ్డి మల్లారెడ్డి పెద్ద రవీందర్ మాణిక్య రెడ్డి చామంతి శివరాజ్ నార్ల విటల్ వెంకటరెడ్డి సయ్యద్ ఫరూక్ మోసిన్ షరీఫ్ జబ్బర్ చామంతి జంగయ్య, కుమార్ మల్లేష్, రమేష్ జిలాని ప్రభాకర్ రెడ్డి, సర్దార్, నయీం, ఊరడి రాజు, నర్సింలు రాజశేఖర్ రెడ్డి, రమేష్ గౌడ్, శివ, భుజంగం, దర్శన్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హైవే విస్తరణ పనులు ఆగాయి

**- బిఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తిక్ రెడ్డి**

**చేవెళ్ల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ నిర్లక్ష్య వైఫల్యంతోనే హైదరాబాద్ బీజాపూర్ హైవే రోడ్డు విస్తరణ పనులు ఆగిపోయాయని బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బీజాపూర్ హైదరాబాద్ నేషనల్ హైవే పనులు ఆగిపోయాయని మండిపడ్డారు. ప్రభుత్వం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో జువాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రిపోర్ట్, ఈపిసి రిపోర్టు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరగా ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడంతో రోడ్డు పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఎంతోమంది ప్రజల ప్రాణాలు పోతున్న ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటివరకు చెప్పినవన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోడ్డు విస్తరణకు గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వాలని రోడ్డు విస్తరణ పనులకు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, విగ్నేష్ గౌడ్, శేరి రాజు, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, మహేందర్, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ గని, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటేష్, పలుగుట్ట శ్రీనివాస్ రెడ్డి, పామేన రాజ్ కుమార్ గౌడ్, మాణిక్య రెడ్డి, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ తోట చంద్రశేఖర్, రాఘవేందర్, ఆసిఫ్, సుదర్శన్, మాజీ ఎంపీటీసీ ఎల్లన్న, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మహిళా అదృశ్యం

**మొయినాబాద్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి ):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని గుల్షన్ కాలనీకి చెందిన మహిళా అదృశ్యం నరసింహారెడ్డి మంగళవారం ఉదయం 7:30 అతను వాకింగ్ కి బయటకు వెళ్లాడు, వాకింగ్ పూర్తి చేసుకోని ఇంటికి వచ్చేసరికి 8:30 అతని భార్య ఇంద్రపతి అరుంధతి వయస్సు 50 సంవత్సరాలు ఇంట్లో కనిపించడం లేదు అని చోట్ల వెతికాడు, తనకు తెలిసిన కుటుంబ సభ్యుల దగ్గర లేకపోవడంతో, కొన్ని రోజులుగా తన భార్య అరోగ్యం బాగాలేదని, కుటుంబ సమస్యల కారణంగా నిరాశ చెంది ఇల్లు వదిలి ఉండవచ్చని ఫిర్యాదు దారుడు తెలిపారు. నరసింహారెడ్డి, పోలీస్ వారికి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు, మొయినాబాద్ పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలే ముద్దు

చిన్నకోడూర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి): మండల పరిధి రామునిపట్ల గ్రామంలో విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా గవర్నమెంట్ పాఠశాలకు పంపించాలని కోరారు. విద్యార్థులకు హాలిడేస్ ఇచ్చిన సందర్భంగా ఎండలోనే తిరుగువద్దని సమ్మర్ క్లాసులు విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. చదువుతో పాటు .ఆటలు .పాటలు. నిర్వహిస్తున్నమని ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి శ్రీనివాస్. డాన్స్ మాస్టర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐహెచ్ఎం వార్షిక అవార్డుల వేడుక

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ (ఐహెచ్ఎం-హైదరాబాద్) 2024-25 విద్యా సంవత్సరానికి వార్షిక అవార్డుల వేడుకను ఘనంగా నిర్వహించింది. ఈ ఇనిస్టిట్యూట్ కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖకు చెందినది. ఈ వేడుకలో ముందుగా జాతీయ గీతం ఆలపించారు. అనంతరం పహల్గాం దాడిలో మృతి చెందిన వారికి నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులు సంస్థ 39వ వార్షిక పత్రిక 'కాకిల్' ను ఆవిష్కరించారు. ఈ సంచికను 'ఆహారం, ఆధ్యాత్మికత' అనే అంశంపై రూపొందించారు. ఈ సంచికలో విద్యార్థుల సృజనాత్మకత, వార్షిక విజయాలు, ముఖ్య ఘట్టాలను పొందుపరిచారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇస్కాన్ ఆధ్యాత్మిక గురువు ప్రద్యుమ్న కృష్ణ దాస్ మాట్లాడుతూ వృత్తిగత, వ్యక్తిగత జీవితంలో సమతుల్యతను పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ - హైదరాబాద్ ప్రిన్సిపాల్ సంజయ్ ఠాకూర్ మాట్లాడుతూ ఆతిథ్య రంగంలో భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దడానికి నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారావు మాట్లాడుతూ ఈ ఇనిస్టిట్యూట్ తన కుమారుడి జీవితాన్ని ఎంతగానో మార్చిందన్నారు. ఈ రంగం ఎంతగా ప్రభావం చూపగలదో అర్థం అయిందన్నారు. ఈ సందర్భంగా హెచ్ఆర్ఏటీఈఎస్ అధ్యక్షుడు, ఐహెచ్సీఎల్ డైరెక్టర్, తాజ్ కృష్ణ జీఎం పంకజ్ సంపత్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఈ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఆతిథ్య రంగంలో ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలో ఉన్న ప్రఖ్యాత వ్యక్తులను కలుసుకునే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఐటీసీ కాకతీయ జనరల్ మేనేజర్ అభిషేక్ మీనన్ మాట్లాడుతూ కింది స్థాయిలో ఉద్యోగం సంపాదించి అదే ఐటీసీలో జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగానన్నారు. ఈ ప్రయాణం ఎంతో ఉత్తేజాన్ని




ఇచ్చిందన్నారు. ప్రతి రోజు కిక్ ఇస్తుందన్నారు. యమునా రంగారావు ట్రోఫీ ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ మీట్ లో విజయం సాధించిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. విజేతలకు యమునా రంగారావు స్వయంగా అవార్డులు అందించారు. నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్నారు. ఇంటర్ కాలేజియేట్ ఫ్లవర్ అరేంజ్‌మెంట్ పోటీలో విజేతలకు సత్కారం జరిగింది. వీరి సృజనాత్మకత, ప్రతిభకు వేదికపై ఘనంగా అభినందనలు లభించాయి. ఈ పోటీలో ప్రొఫెషనల్ కేటగిరీలో పాల్గొన్న డాల్ఫిన్ హోటల్స్ విజేతగా నిలిచింది. రిట్జ్ కార్ల్టన్, నేపల్స్ లో ఉద్యోగాలు పొందిన ఇద్దరు విద్యార్థులను సన్మానించారు. దేశవ్యాప్తంగా ప్రముఖ హోటల్ సంస్థలలో మేనేజ్‌మెంట్ ట్రైనీలుగా ఎంపికైన 60 మందికి పైగా విద్యార్థులు, క్యూఎస్ఆర్, ఎఫ్ఎంసీజీ, ఫ్యాషన్ %డ% జ్యువెలరీ రిటైల్, కో-వర్కింగ్ స్పేసెస్, ఎయిర్‌పోర్ట్ అవుట్‌లెట్లు, హోటల్ అగ్రిగేటర్లు, కార్పొరేట్ క్యాటరింగ్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ తదితర రంగాల్లో ఉద్యోగాలు పొందిన 100 మందికి పైగా విద్యార్థులను ఈ వేడుకలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హోటల్ అబోడ్ గ్రూప్ జనరల్ మేనేజర్ శైలేష్ మాథుర్, తాజ్ కృష్ణ, తాజ్ డెక్కన్ హెచ్ఆర్ డైరెక్టర్ శ్రీనివాస్ ఇందుకూరి, ఐటీసీ కాకతీయ ఎల్%డ%డీ మేనేజర్ ఆర్నాల్డ్ లోబో, చెన్నై అమృత ప్రిన్సిపాల్ టీ చంద్రమోహన్, చెన్నై అమృత ఫ్యాకల్టీ (ఐహెచ్ఎం పూర్వ విద్యార్థి) కారుణ్య తేజ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం తో భూ సమస్యలన్నీ పరిష్కారం..

**నారాయణఖేడ్:** భూ భారతి చట్టం తో భూ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని, పేద రైతులకు ఒక వరం లాంటిదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఎంతో ప్రతిష్టకంగా తీసుకొచ్చిన భూభారత చట్టం భూమి హక్కుల రికార్డు అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డి. మాధురి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చింది న్నారు. భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంపై జిల్లాలో అవగాహన సదస్సులో నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ధరణిలో అనేక లేని వెసులుబాటును నూతన చట్టం భూ భారతిలో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ చట్టంలోని అంశాలను సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరైనా న్యాయ సాయం అవసరమైతే ఉచిత న్యాయస్థానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూభారతి చట్టంలో భూ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని మా మార్పులు చేర్పుల అవకాశం లేదని ప్రస్తుతం చట్టంలో రెవెన్యూ అధికారులు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతుల సమస్యల పరిష్కారం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలని ఉద్దేశంతో భూ భారతి చూపించాలని ఉద్దేశంతో భూ భారతి చట్టం తెచ్చుమని తెలిపారు. ఆధార్ తరహా లో భవిష్యత్తులో భూమికి సంబంధించిన సర్వే చేసి కొలతలు హద్దులు వంటి సమగ్రమైన వివరాలతో భూ ఆధార్ కార్డు తీసుకొస్తామని వారు అన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మేరకు రైతులు విజ్ఞప్తుల




మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. మార్పులు చేర్పులు గతంలో అవకాశం లేదని ప్రస్తుతం చట్టంలో రెవెన్యూ అధికారులు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలు పరిష్కారం లభిస్తుందన్నారు. పొరపాట్లకు తావు లేకుండా భూ భారతి చట్టం తీసుకువచ్చాం అన్నారు. పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. నాగల్ గిద్ద మండలంలోని అనేక గ్రామాలలో గతంలో బిఆర్ఎస్ నాయకులు ఎంతోమంది అమాయకమైన ప్రజల నుంచి వారిని బెదిరించి వారిపై కేసులు పెట్టి మరి భూములను రైతుల నుంచి కబ్జాలకు పాల్పడ్డారని, అలాంటి భూములకు ఈ భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అలాంటి సమస్యలు ఉన్న ఈ భూభారతి చట్టం ద్వారా సమస్య పరిష్కారానికి ఎంతో సులువుగా ఉంటుందని అన్నారు.



## ఘోర అగ్నిప్రమాదంలో వరి పంట నష్టం .

### రెండు లక్షల పంట నష్టపోయిన రైతు

**ఏప్రిల్ ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లో జరిగిన అగ్నిప్రమాదం కారణం గా వరి పంట నష్టం జరిగింది ఘటన కల్హేర్ మండల క్రిష్ణాపూర్ గ్రామంలోకి జరిగింది. పంట యజమాని బైండ్ల శంకర్ మాట్లాడుతూ.. అగ్నిప్రమాదం జరగడంతో చేతికొచ్చిన వరి పంట కాలి బూడిదైందని ఆవేదన వ్యక్తం చేశాడు. రెండు ఎకరాల్లో వరి పంట సాగు చేయగా ఒక ఎకరం పంట కాలి బూడిదయిందని వాపోయాడు. అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఎండ తీవ్రతకు వరి గడ్డి పూర్తిగా ఎండి ఎండవేడికి తట్టుకోలేక మంటలు అంటుకుంటున్నాయని రైతుల అనుభవదారులు తెలుపుతున్నారు ఏది ఏమైనా జరిగినా నష్టం జరిగింది రైతు మనసు విరిగింది శాసనసభ్యులు పట్లోళ్ల కృష్ణారెడ్డి మరియు ప్రజా నాయకులు అధికారులు కలుగజేసుకొని పంట నష్టపోయిన బైండ్ల శంకర్కు న్యాయం చేయగలరని ప్రజలు కోరుతున్నారు

## జొన్నలు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే...



**నారాయణఖేడ్:** నారాయణఖేడ్ మండల పరిధిలోని ర్యాకల్ గ్రామంలో మంగళవారం జొన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతులు పండించిన పంటను మద్దతు ధరను ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వలన రైతులు , ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ధరణి పోర్టల్ మొత్తం తప్పుడు తడకలు ఉన్నాయని దాన్ని సరిచేయడనికే కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూ భారతి ని తీసుకొనివచ్చామని భూ భారతి ద్వారా కొన్ని ఏళ్ల భూమి సమస్యలను కూడా పరిష్కారం అయ్యేందుకు సులువుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామల పెద్దలు రమేష్ చౌహాన్. పండరి రెడ్డి. వినోద్ పటేల్.రాంరెడ్డి. వెంకట్ రెడ్డి. జైపాల్ యాదవ్.చంద్ర రెడ్డి. సంగారెడ్డి మరియు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపుపై కోహెడ పోలీసుల కొరడా

**కోహెడ, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్లపల్లి గ్రామ శివారులో అక్రమంగా డంపు చేసిన ఇసుకపై పోలీసులు మెరుపు దాడి చేసి భారీ మొత్తంలో ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. నమ్మదగిన సమాచారంతో స్పందించిన పోలీసులు, గ్రామ శివారులో రెండు చోట్ల గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇసుక నిల్వచేసినట్టు గుర్తించారు.దాదాపు 95 టన్నుల అక్రమ ఇసుకను స్వాధీనం చేసుకున్న పోలీసులు, తదుపరి చర్యల కోసం కోహెడ తహశీల్దార్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు అక్రమ రవాణా తీసుకుంటామని హెచ్చరించారు.

# సిఈఐఆర్ టెక్నాలజీతో పోగొట్టుకున్న ఫోన్లు రికవరీ

**డివిజన్ పరిధిలో 11 ఫోన్లు సంబంధిత బాధితులకు అందజేత**

**హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్**



**హుస్నాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ డివిజన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన 11 ఫోన్లను సిఈఐఆర్ టెక్నాలజీతో రికవరీ చేసి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మంగళవారం హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో స్థానిక ఏసిపి సతీష్ సంబంధిత బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి సతీష్ మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)లో డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సెల్ఫోన్ పోయిందా అయితే టెన్షన్ పడకండి వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందరలోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయిందని ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా, ఎక్కడైనా పోగొట్టుకున్నా, ఎవరైనా దొంగిలించినా ఆ బాధ వర్ణణాతీతం ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పడిపోయిన దొంగలించబడిన ఫోన్లు దొరికిన సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము కానీ పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి హుస్నాబాద్ డివిజన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, డివిజన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది

అనంతరం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎజిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హైదరాబాద్ నలువైపుల పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోమిన్ పేటలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో రెండు సంవత్సరాలలో 5 వేల కోట్ల పెట్టుబడులను సాధించి 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, ప్రభుత్వం వారి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, అటువంటి వారికి ప్రభుత్వం స్థలాల కేటాయింపు తో పాటు సబ్సిడీ ప్రోత్సహకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటు అన్ని కుటుంబాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వర్షాధారం వల్ల వ్యవసాయ ఆధారపడ్డ కుటుంబాలు చాలా ఉన్నాయని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు.దశాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ... వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి చేస్తానన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేల ఎకరాల భూమి ఉందని, అట్టి భూముల్లో పరిశ్రమల స్థాపనలు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ అన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 1000 కోట్లతో పనులు చేపట్టేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. అలాగే కోట్ పల్లి, సర్పన్ పల్లి, జుంటుపల్లి, లక్నాపూర్ లాంటి ప్రాజెక్టులను అభివృద్ధి పరచినట్లయితే యువతకు ఉపాధి కల్పించవచ్చని వీటిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రధానమైన రోడ్లను విస్తరించేందుకు కేంద్ర మంత్రి గట్కారిని కలిసి నిధుల మంజూరితో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు



ఆయన తెలిపారు. జిల్లాలో 600 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువెళ్తూ గత పది సంవత్సరాల లో లేని అభివృద్ధిని చేసుకుంటున్నామని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు.

**శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూలి ...**

వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచినట్లుగానే పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వేనెంబర్ 174 మరియు 198 లో 862 ఎకరాల స్థలం కేటాయించారన్నారు.

రాబోయే ఐదేళ్లలో 15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుండి లక్ష 50 మందికి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

రానున్న రెండేళ్లలో కనీసం 5000 కోట్ల పెట్టుబడులతో 25వేల మందికి ఉద్యోగాలు కల్పించాలి అనుకున్నాం. జిల్లాలో 1909 పరిశ్రమలు స్థాపించబడగా 2320 కోట్ల పెట్టుబడులు రాగా 7640 మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. గత ఏడాది కాలంలో జిల్లాలో 114 పరిశ్రమలు స్థాపించబడ్డాయనీ ఆయన తెలిపారు. ఇప్పటికీ 232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.జిల్లాలో ఐపాస్ ద్వారా ప్రభుత్వం ఇప్పటివరకు 127 మంది ఎస్సీలకు 362 మంది ఎస్టీలకు 16 మంది ఓసి బీసీలకు ఒక వికలాంగునికి పరిశ్రమల స్థాపన కోసం రూపాయలు 20 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**- మే 7న అంబేద్కర్ 12 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ**

**-నవాబ్ పేట్ మండలంలో గోడపత్రికలను విడుదల చేసిన దళిత సంఘాల నాయకులు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ గోడ పోస్టర్ ను మంగళవారం నవాపేట్ మండల కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ను విడుదల చేశారు. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో 12 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మే 7న ఘనంగా ఆవిష్కరించనున్నారు. అంతటి గొప్ప కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు దళిత సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరూ ఆహ్వానితులే.. దళిత సంఘాల నాయకులు అణగారిన వర్గాలకు బిఆర్ అంబేద్కర్ నిలువెత్తు రూపం అని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమ సమాజాన్ని నిర్మించిందని, అంబేద్కర్ వారసులుగా అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో మరి ఎక్కడలేని విధంగా అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని రూపొందించారు. భావితరాలకు అంబేద్కర్ ఆశయాలను అందించే



విధంగా నిర్మాణం చేశారు. బడుగు బలహీన వర్గాలను ఇతర వర్గాల స్థాయికి తీసుకెళ్లిన ఘనత బి ఆర్ అంబేద్కర్ కె దక్కుతుందని దళిత సంఘాల నాయకులు అన్నారు. 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని మే 7న వికారాబాద్ లో ఘనంగా ఆవిష్కరించనున్న శుభ సందర్భంలో ఆయన విగ్రహావిష్కరణకు అందరూ ఆహ్వానితులేనని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పయనీర్ వరి విత్తనాలపై రైతులకు అవగాహన

**రాయపోల్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి:** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలో రాంసాగర్ గ్రామంలో కార్టేవ అగ్రిసైన్స్ కంపెనీకి చెందిన పయనీర్ బ్రాండ్ హైబ్రిడ్ వరి విత్తనం యసంగి రకం కొత్త రకం పీ27పి39 ఆ గ్రామంలో రైతు బిక్షపతి పొలంలో ఫీల్డ్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులు అతని పంట చూసి ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే సీజన్ పయనీర్ 27పీ39 మాత్రమే సాగు చేయాలని నిర్ణయించుకున్నారు. 27పీ 39రకం 36 కింటల్ల దిగుబడి వస్తుంది. 27పి39 ఎట్టి ప్రతికూల పరిస్థితుల్లో కూడా అత్యధిక దిగుబడి యిస్తుంది. అలాగే వచ్చే వానకాలంలో పి 3302 మరియు కొత్త రకం అయిన పి35105 సాగు చేసి అధిక దిగుబడులు సాధించి మంచి లాభాలు పొందుకోవాలి అని





తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సేల్స్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, భానుప్రకాశ్ తో పాటు రైతులు పాల్గొన్నారు. అలాగే రిటైల్ షాప్ వాళ్ళు హిమాలయ ట్రేడర్ బూనరీ. సంజయ్, గ్రామ రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జడ్జి ప్రియాంకకు భద్రాచల తలంబ్రాలు అందజేసిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

**రాయపోల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:** భద్రాచల రామయ్య కళ్యాణ ముత్యాల తలంబ్రాలను శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మంగళవారం నాడు అడిషనల్ సివిల్ జడ్జి ప్రియాంక గారికి ముత్యాల తలంబ్రాలు, సీతారాముల శేష వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా జడ్జి గారు మాట్లాడుతూ ఆ భద్రాచల రామయ్యనే ఈ తలంబ్రాల రూపకంగా మా ఇంటికి భద్రాచల రామయ్య వచ్చారని సంతోషిస్తున్నానన్నారు. తలంబ్రాలు అందిరి అందించాలనే రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు

**బిఆర్ఎస్ నాయకులు శివగారి అంజయ్య**

**చేర్యాల,ఏప్రిల్ 29,( ప్రజాజ్యోతి):**



వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు ఎన్ని అడ్డంకులు సృష్టించిన సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలియజేశారు చేర్యాల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివగారి అంజయ్య.కాంగ్రెస్ 17 నెలల పాలనలోని వైఫల్యాలు, అబద్ధపు హామీలు, దౌర్జన్యాలకు చెంపపెట్టు ఈ సభ అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి తెలంగాణను అన్ని రంగాల్లో ఆగం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ ప్రశ్నించారని తెలియజేశారు. కేసీఆర్ మాట్లాడిన మాటలను చూసి బెంబేలెత్తిన కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వాతావరణం కూడా సహకరించిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారం గుప్పిట్లో పెట్టుకుని సభ సజావుగా సాగకుండా, ప్రజలు సభకు రాకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించారని అంజయ్య ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడైనా ప్రజల కోసమే పని చేస్తుందని, కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతుందని చెప్పారు.

# కోర్టు ఆదేశాల ప్రకారమే ప్రహరి నిర్మించాం

**-పాఠశాల ప్రిన్సిపల్ ఆరోగ్య రెడ్డి**

**తాండూర్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:** తాండూరు పట్టణం మల్ రెడ్డి పల్లి పరిధిలోకి వచ్చే 128 సర్వే నెంబర్ లో గల సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాల ప్రాంగణం లోని ఖాళీ స్థలము మొత్తం కూడ పాఠశాలకు చెందినదిగా న్యాయస్థానం (కోర్టు) తీర్పు ఇవ్వడంతోనే పాఠశాల ప్రాంగణాన్ని నిర్మించామని చెప్పారు. కోర్టు ద్వారా జారీ చేసిన ఆర్డర్ కాపీ ప్రతిని పరిశీలించకుండానే దౌర్జన్యంగా వచ్చి పాఠశాలకు నిర్మించిన ప్రహరిని కూల్చారని పాఠశాల ప్రిన్సిపాల్ ఆరోగ్య రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థలము పాఠశాలకు చెందినదిగా కోర్టు నిర్ధారించడం జరిగిందన్నారు. అంతేగాని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే దౌర్జన్యంగా చొరబడి పాఠశాల ప్రహరి గోడను కూల్చడం సరైన పద్ధతి కాదని చెప్పారు.





# అలరించిన గ్రాడ్యుయేషన్ డే

బొంరాస్ పెట్ 29 ఏప్రిల్ ప్రజా జ్యోతి: బొంరాస్ పెట్ మండల పరిధిలోని టేకుల గడ్డ తండా అంగన్వాడి సెంటర్లో మంగళవారం రోజు గ్రాడ్యువేషన్ డే నిర్వహించడం జరిగింది. ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆటలు నృత్యాలు చేయడంవల్ల అందరూ అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొంరాస్ పెట్ సెక్టర్ సూపర్వైజర్ మణిమాల, మరియు లింగన్ పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి అంగన్వాడీ టీచర్స్ వి భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, రాధా, మరియు చంద్రకళ, వాణి, గోర సేన జిల్లా అధ్యక్షులు, రమేష్ నాయక్, టేకుల గడ్డ తండా గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, పి రాజు, సురేష్, తల్లిదండ్రులు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొని దిగ్విజయం చేశారు.



# పిడుగుపాటుతో ఈత చెట్టు దగ్ధం

## -ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు

**తాండూర్ ఏప్రిల్29 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులోని మౌలాలి బావి వద్ద గల ఈత చెట్టుపై పిడుగు పడింది. మంగళవారం సాయంత్రం ఉరుములతో కూడిన తేలిక పార్టీ వర్షం పడింది. దీంతో ప్రజలు ఇళ్లలోకి చేరారు. అంతలోనే ఉరుములు మెరుపులతో భారీ శబ్దం వచ్చింది. అదే సమయంలో పిడుగు పడడంతో ఈత చెట్టుపై మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ప్రజలు ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయము జరగలేదని పలువురు ప్రజలు చెప్పారు

# కొడంగల్ బార్ లైసెన్స్ లక్కీ డ్రా లో గెలుపొందిన సురేష్ నాయక్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** కొడంగల్ బార్ లైసెన్స్ టెండర్ కు గాను 9 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. కొడంగల్ బార్ లైసెన్స్ ను సురేష్ నాయక్ దక్కించుకోవడం జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

**బషీరాబాద్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో మంగళవారం రోజు సాయంత్రం పూట బలమైన ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. బషీరాబాద్ మండల కేంద్రంలో టెలిఫోన్ భవనం దగ్గర ఉన్న పొడవైన నీలగిరి చెట్టు పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న విద్యుత్ తీగలపై పడిపోవడం జరిగింది. ఆ ప్రాంతంలో తిరిగే వాహనదారులకు జనాలకు ఇబ్బంది ఏర్పడుతుందని వెంటనే నేలకొరిగిన చెట్లను విద్యుత్ వైర్లు తెగిపోయిన సమాచారం తెలుసుకొని విద్యుత్ అధికారుల తమ సిబ్బందితో వచ్చి చెట్లను తొలగించి కరెంటు వైర్లను సరి చేయడం జరిగింది. అదేవిధంగా బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలలో కోతకు వచ్చిన వరి చేను భారీ వర్షం ఈదురుగాలులతో అన్నదాతలకు నష్టం అయింది అని అంటూన్నారు. మండల కేంద్రంలో గోసైసేన్ రత్నమ్మ ఇంటి రేకులు కూడా లేచి పడిపోవడం జరిగింది. మండలం పలు గ్రామాలలో చెట్లు విరిగిపోయి విద్యుత్తు కు అంతరాయం ఏర్పడింది విద్యుత్ సిబ్బంది ఏ ప్రాంతంలో ప్రాబ్లం ఉంది అక్కడ వెళ్లి సరి చేయడం జరిగింది.

# ఉగ్రవాదుల దాడి బాధాకరం

## ఉగ్ర దాడులను ఖండించిన పలువురు నాయకులు :



**కోడంగల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి న్యూస్ :** జమ్ము కశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి బాధాకరం అని,ఉగ్ర దాడిని ముక్త కంఠంతో ఖండిస్తున్నామని సిపిఐ నియోజకవర్గ నాయకులు సురేష్, టిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, అంబేద్కర్ ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు లు అన్నారు. మంగళవారం కోడంగల్ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అంబేద్కర్ చౌరస్తా లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నమని, దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు మనోధార్యాన్ని కల్పించాలని అన్నారు. ఉగ్ర దాడులతో చాలా దేశాలు ఇబ్బందులు పడుతున్నయని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనగడ సాధించ లేదన్నారు, ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించిన ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను,ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవుఅని,ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాతి మొత్తం ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని వారి సంస్థను మట్టుబెట్టాలని పేర్కొన్నారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలనీ కోరుతు,మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న నందిగామ సాయిలు. షాకీర్. ఆశ్వక్. మాసాని వెంకటయ్య.హకీం.బాబ్యా నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 34 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి,



**మోమిన్ పెట్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి ) :** మోమిన్ పేట్ (స్నేహిత ఎక్స్ ప్రెస్)వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి ఐపీఎస్ మంగళవారం నాడు మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 34 సీసీటీవీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరింత సులభతరం అవుతుందని అన్నారు. మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీలకమైన కూడళ్లు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలు, సున్నితమైన ప్రదేశాలు, అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చి పోయే మార్గాలను పూర్తిగా కవర్ చేసే విధంగా ఈ 34 సీసీటీవీ కెమెరాలను వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కెమెరాలన్నింటినీ నేరుగా మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేశామని, ఇక్కడనుండి 24/7 నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఆయన వివరించారు. సీసీటీవీ కెమెరాలు నేరస్థులకు ఒక హెచ్చరికగా పనిచేస్తాయని, ఏదైనా నేరం జరిగినప్పుడు, సంఘటన జరిగిన తీరును గుర్తించడానికి, నిందితులను పట్టుకోవడానికి ఇవి అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతాయని అన్నారు. దొంగతనాలు, దోపిడీలు, ఈవ్-టీజింగ్, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కెమెరాల ఏర్పాటుతో ప్రజలలో, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలలో భద్రతా భావం పెరుగుతుందని, రాత్రి వేళల్లో కూడా నిర్భయంగా తిరిగేందుకు ఆస్కారం కలుగుతుందని అన్నారు. ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడం, ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించడం సులభతరం అవుతుందని తెలిపారు. సీసీటీవీ నిఘా వ్యవస్థ పోలీసుల పనితీరులో పారదర్శకతను పెంచుతుందని, ప్రజలకు మరింత జవాబుదారీగా సేవలు అందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, "నేను సైతం" స్ఫూర్తితో ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి పోలీసులకు తక్షణమే సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసు శాఖను ఆధునీకరించడంలో భాగంగా సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక సాధనాలను అందుబాటులోకి తెచ్చి, ప్రజలకు మెరుగైన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , మోమిన్ పేట్ సీఐ వెంకటట్ , మోమిన్‌పేట్ ఎస్ఐ అరవింద్ , ఇతర పోలీసు సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.